డోర్నకల్: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న, అధికారులు, సిబ్బంది

గూడూరు: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బయ్యారం: దవాఖానలో రోగులకు పండ్లు అందిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

తొర్రూరు: మాట్లాడుతున్న రాజేందర్‌రెడ్డి

జాతిపితకు ఘననివాళి

- వాడవాడలా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు
- చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసిన ప్రముఖులు
- స్వాతంత్ర్య పోరాటంలో మహాత్ముడి సేవలను కొనియాడిన ప్రజాప్రతినిధులు, నాయకులు
- గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చిన వక్తలు

సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించిన జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా, కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సంఘాల నాయకులు గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘాల ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ, రక్తదానం, అన్నదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యంలో మహాత్మాగాంధీ సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ జాతిపిత అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

మరిపెడ: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నవీన్‌రావు, నాయకులు, కార్యకర్తలు

తొర్రూరులో రక్తదానం

తొర్రూరు, అక్టోబర్2: రక్తదానం మరొకరికి ప్రాణదానమని లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ కే రాజేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవన్‌లో గాంధీ జయంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రక్తదానంపై అపోహలను పారదోలడానికే ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ పూర్వ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, మహబూబాబాద్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ తేజస్వి, రీజియన్ చైర్మన్ డాక్టర్ వీ శారద, రెడ్ క్రాస్ సొసైటీ డీసీ మెంబర్ తమ్మెర విశ్వేశ్వర్‌రావు, క్లబ్ అధ్యక్షుడు గంజి విజయపాల్‌రెడ్డి, సేవా తరుణి అధ్యక్షుడు వజినేపల్లి

నెల్లికుదురు: చిత్రపటానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ అనిల్

శైలజ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తమ్మెర వీరభద్రరావు, పెరుమాళ్ల రమేశ్, జోన్ చైర్మన్ సారథి వెంకన్న, ఎస్ నాగవాణి, తాటికొండ శ్రీనివాస్, రేవూరి శ్రీధర్ పాల్గొన్నారు.

నర్సింహులపేట: శాంతియుతంగా పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహోన్నతుడు మహాత్మా గాంధీ అని పలువురు కొనియాడారు. మండల కేంద్రంలోని గ్రామాల్లో సర్పంచులు, తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సైదులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచులు రజితారెడ్డి, వెంకటేశ్వర్లు, యాదలక్ష్మి, లక్ష్మి ఉన్నారు.

డోర్నకల్: మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, మేనేజర్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, సిబ్బంది, పాల్గొన్నారు.

పెద్దవంగర: మండలంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి

దంతాలపల్లి: ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ ఉమ

నివాళులర్పించారు. పాలకుర్తి దేవస్థానం, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీ రామచంద్రయ్యశర్మ, సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పీహెచ్‌సీ డాక్టర్ మహిపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐలయ్య, ఉపసర్పంచులు రాము, లచ్చమ్మ, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న, రాజు, నాయకులు లింగమూర్తి, సమ్మయ్య, ఇబ్రహీం, వెంకన్న, మదార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గూడూరు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్ కుమార్, జీపీలో సర్పంచ్ రమేశ్, కార్యదర్శి భీమా ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గూడూరులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు నివాళులర్పించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, నాయకులు వెంకన్న, సంపంగి రామచంద్రు, ఏదునూరి వెంకన్న, రాములు, బోడ ఎల్లయ్య, అశోక్, కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

బయ్యారం: గాంధీ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి వైస్ ఎంపీపీ గణేశ్, ఉపసర్పంచ్ కవిత, నాయకులు సోమిరెడ్డి, వెంకటపతి, సంపత్, భాషా, వీరభద్రం, దస్తగిరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్‌వీ ప్రసాద్‌రావు, సంకు సత్తిరెడ్డి, వై శ్రీను దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

గార్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహాన్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, ఎంపీటీసీ శీలం శెట్టి రమేశ్, మండల కోఆప్షన్ ఖధీర్ బాబా, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురు: మండలంలోని మధనతుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము అనిల్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. గాంధీ ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుంకరి మధు, వార్డు సభ్యులు గోపగాని యాకయ్య, ఆశ వర్కర్లు సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ గీత పాల్గొన్నారు.

గాంధీ కలలను నెరవేర్చుదాం..

దంతాలపల్లి: గాంధీ కలలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ వొలాద్రి ఉమ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రా

నర్సింహులపేట: తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఆర్ఐ సైదులు

పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సెంటర్‌లో ఏపీజే అబ్దుల్ కలామ్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్సై రమేశ్‌బాబు, ప్రముఖ యువకవి చిర్ర సతీశ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ వీ మల్లారెడ్డి, ఎంపీడీవో అఫ్సర్‌పాషా పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు రామమందిరం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుల్లయ్య, ప్రసాద్, కర్నాటి మోహన్ రావు, వాసు, సోమన్న, శ్రీరాం ఓంప్రకాశ్, చకినాల భద్రయ్య, వేమిశెట్టి సంతోష్, బుక్కమఠం వీరయ్య పాల్గొన్నారు.

ఇనుగుర్తి: మండల కేంద్రం, చిన్ననాగారంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్వో తోట సూర్యనారాయణ, ఇనుగుర్తిలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య జాతిపిత చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉప సర్పంచ్ గుండ్రపెల్లి దేవేందర్, బైరు అశోక్‌గౌడ్, తుమ్మనపెల్లి సతీశ్, బైరు శ్రీనివాస్, కూటి కంటి మధు, దార్ల భాస్కర్, నిడిగంటి చంద్రమౌళి, మద్దెల యాకయ్య, బీ శ్రీరాములు, కే రాజు, బైరు రాజు పాల్గొన్నారు.

కేసముద్రం: మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్, ఆర్యవైశ్య సంఘం, పార్టీల ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఓలం చంద్రమోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, తొనుపునూరి వెంకటేశ్వర్లు, శ్రీరాం చంద్రన్‌కుమార్, ఓలం గోవర్ధనగిరి, మంచన శంకర్‌రావు, బిజ్జాల వెంకటేశ్వర్లు, ప్రకాశ్, శ్రీరాం కిరణ్‌కుమార్, ప్రసాద్, బచ్చు లక్ష్మీనారాయణ, గుగులోత్ వీరునాయక్, బిర్రు వెంకన్న, రాజేశ్, మిట్టగడుపుల మహేందర్, చాగంటి కిషన్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మహాత్మాగాంధీ ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఎంపీపీ వల్లూరి పద్మా వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటరెడ్డి, ఎంపీవో యాకయ్య, కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌బేగ్, సర్పంచ్ మల్లయ్య, సిబ్బంది ఉపేందర్ పాల్గొన్నారు.

గంగారం: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో సత్యనారాయణ, 12 జీపీల్లో సర్పంచులు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, ఏపీవీ హరికృష్ణ, సర్పంచులు చింత సారక్క, ఇర్ప సూరయ్య, సుగుణ, వెంకటలక్ష్మి, కార్యదర్శులు స్వరూప, నరేశ్, హితేశ్వర్, ఆశ వర్కర్లు రజిత, నాగమణి పాల్గొన్నారు.

మరిపెడ: మహాత్మా గాంధీ భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయుడని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేశ్‌రెడ్డి

గార్ల: నివాళులర్పిస్తున్న ఎంపీపీ శివాజీ చౌహాన్

అన్నారు. మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపీపీ గుగులోత్ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, మున్సిపల్ చైర్మన్ గుగులోత్ సింధూ రాకుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, పానుగోత్ వెంకన్న, మాచర్ల స్రవంతి భద్రయ్య, బానోత్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

కేసముద్రం: నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నగూడూరు: నివాళులర్పిస్తున్న ఎంపీపీ పద్మ

గంగారం: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ సారక్క, కార్యదర్శి స్వరూప

కురవి: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు